

# నవభూమి హైదరాబాద్

21 ఫిబ్రవరి,2025 శుక్రవారం|పేజీలు:8
www.epaper.navabhoomi.in

# బిల్లు చెల్లించాలి కానీ ఫుడ్ ఆర్డర్ చేయలేరు

- అన్నట్టు యూజీసీ కొత్త నిబంధనలు ఉన్నాయి
- విద్య కేంద్రం గుత్తాధిపత్యం కాదు
- రాష్ట్రాలు పాలన విభాగాలు కాదు దేశ పురోగతికి జీవనాడి
- తిరువనంతపురం జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి

4




**హైదరాబాద్, ఫిబ్రవరి 20, నవభూమి ప్రతినిధి–** మీరు బిల్లు చెల్లించాలి కానీ ఫుడ్ ఆర్డర్ చేయలేరు అన్న తరహాలో యు జి సి కొత్త నిబంధనలు ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రజల పక్షాన సమ్మేళనానికి హాజరైన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ చర్చ ఎంతో విలువైనదిగా సీఎం రేవంత్ రెడ్డి భావించి, వారు ఈ సమ్మేళనానికి రాలేకపోయినప్పటికీ రాష్ట్రాలు తమ సొంత విద్య భవిష్యత్తును రూపొందించుకోవడంలో స్వయం ప్రతిపత్తి కోసం బలమైన వాదన వినిపించేందుకు నన్ను పంపారని డిప్యూటీ సీఎం తెలియజేశారు. గురువారం కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో స్థానిక రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ ఉన్నత విద్య సమ్మేళనంలో డిప్యూటీ సీఎం ప్రసంగించారు. ఈ సమ్మేళనం లో యూజీసీ ముసాయిదా నిబంధనల ప్రభావం, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి, తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో చేపట్టిన కార్యక్రమాల గురించి డిప్యూటీ సీఎం ముందుగా ప్రసంగించి.. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలకు నిధులు సమకూర్చడంతో పాటు నిర్వహించాలని మాత్రమే కేంద్రం భావిస్తు వైస్ ఛాన్సలర్ ల నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు కీలకమైన నిర్ణయాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగిస్తున్నారని వివరించారు. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రాలు భవనాలు ప్రారంభించే రిబ్బన్ కటింగ్ అధికారానికి మాత్రమే పరిమితమవుతాయని అన్నారు. విద్య కేంద్రం గుత్తాధిపత్యం కాదు ఇది ఉమ్మడి జాబితాలోని అంశం అన్నారు. ఆయా రాష్ట్రాలు వారి ప్రజలకు, వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను, వ్యవస్థలను నిర్మించుకుంటారని, ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి పోలిక ఉండదు అన్నారు. స్వయం ప్రతిపత్తి లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రము అందించలేదు అన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న అంశాన్ని చర్చలకు పరిమితం కాకుండా అంతా కలిసి నొక్కి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనప్పుడు కేంద్రం తప్పక వినాలి అన్నారు. రాష్ట్రాలు కేవలం పరిపాలన విభాగాలుగా మాత్రమే కాదు అవి ఈ దేశ పురోగతికి జీవనాడి వంటివి అన్నారు. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి, అక్కడ యువత ఆకాంక్షలు, అధిగ మించాల్సిన ప్రత్యేక సవాళు ఆ రాష్ట్రాలకే తెలుస్తాయి అన్నారు. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేము, దానిని అవసరమైన చోట పెంపొందించాలి, రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలి అన్నారు. సహకారం అంటే బలవంతం కాదు సంప్రదింపులు అని అర్థం, కేంద్రం నిజంగా సహకార సమాఖ్య వాదాన్ని విశ్వసిస్తే చర్చించాలి అన్నారు. రాష్ట్రాలు సహాయాన్ని అడగడం లేదు మన సరైన పాత్రను నొక్కి చెబుతున్నామని అన్నారు. రాష్ట్రాలు ఐక్యంగా గళం విప్పితే ఆ ప్రతిధ్వనులు ఎంత దూరమైనా చేరుతాయని చరిత్ర మనకు చెబుతుందని వివరించారు. విద్య అంటే మనసులను తెరవడానికి మార్గం, తలుపులు మూసి వేయడానికి కాదు, స్వయం ప్రతిపత్తి, సుపరిపాలన ద్వారా మనకు మాత్రమే కాదు రాబోయే తరాలకు కూడా తెరిచి ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని అన్నారు

**అభివృద్ధికి మూల స్తంభం విద్య: డిప్యూటీ సీఎం**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిప్యూటీ సీఎం వివరించారు. దీంతోపాటు సహకార సమాఖ్య వ్యవస్థ, యుజిసి తాజా నిబంధనలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. విద్యావంతులుగా, చురుకుగా, సంఘటితంగా, ఆత్మవిశ్వాసంతో ఉండండి.. ఎప్పుడు వదిలి పెట్టొద్దు అన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవన సూత్రాలను ఉదహరిస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రారంభించారు. అభివృద్ధికి విద్య మూలస్తంభంగా భావించి తెలంగాణ రాష్ట్రంలో విశాఖకు అత్యధిక ప్రాథమిక ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపిస్తున్నట్టు తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ని నిర్మిస్తున్నామని, పాఠశాల మొదలుపెడితే విశ్వవిద్యాలయం వరకు ప్రాధాన్యత క్రమంలో ఉపాధ్యాయుల భర్తీ చేపట్టినట్టు తెలిపారు. సాంకేతిక కోర్సుల్లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, విద్యా రంగంలో డిజిటల్ తెలంగాణ కు ప్రోత్సాహం కల్పిస్తున్నామని, ఉన్నత విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు బోర్డు పరీక్షలతో పాటు పోటీ పరీక్షల్లో నిరంతరం అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ సంస్థల ప్రభావాన్ని నిరూపిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ నిరంతర విద్యా ప్రగతితో రాష్ట్రంలో విద్యార్థుల నమోదు నిష్పత్తి 40 శాతానికి పెరిగిందని, జాతీయ సగటు చూస్తే 28.4% గా ఉందని తెలిపారు. విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని కేంద్రం గౌరవించాలని తెలిపారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి పై అత్యున్నత న్యాయస్థానం రాజస్థాన్ వర్సెస్ భారతీయ యూనియన్ కేసులో 'భారతదేశం ఒక సమాఖ్య రాజ్యాంగ ఉందని' పేర్కొన్న అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వివరించారు. కేశవానంద భారతి వర్సెస్ కేరళ రాష్ట్రం కేసులో 'సమాఖ్య వ్యవస్థ భారత రాజ్యాంగంలోని ప్రామాణిక లక్షణం' అని పేర్కొన్న సందర్భాన్ని డిప్యూటీ సీఎం సమ్మేళనంలో ఉదహరించారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ ల నియామకం, సెర్చ్ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగించడం, వైస్ చాన్సలర్ ల అర్హత ప్రమాణాలను మార్చడం ఆందోళనకర అంశం అన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష తప్పనిసరి చేయడం మూలంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. బ్రూకింగ్స్ నివేదిక ప్రకారం భారతదేశంలోని ప్రతి ఉన్నత విద్యాసంస్థలు సగటున 690 మంది విద్యార్థులే ఉంటారు అయితే చైనాలో ఇది 16,000 గా ఉంది అన్నారు. మూడు వేల మంది విద్యార్థుల నమోదు కనిష్ట ప్రామాణికంగా పెడితే అనేక ఉన్నత విద్యాసంస్థలు మంచి ర్యాంకింగ్, ఫండింగ్ పొందే అవకాశాలు కోల్పోతాయి అన్నారు.

# ఆదానీ కోసం దేశాన్ని టాకట్టు

- మోడి విధానాలు వల్ల భారతీయులకు తీరని అవమానం
- మాజీ సిఎం కేసిఆర్‌కు కమ్యూనిస్టుల గూర్చి మాట్లాడం చెల్లదు



**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 20:(నవభూమి ప్రతినిధి)** భారతదేశాన్ని లూటీ చేస్తున్న ఆదానీపై అమెరికాలో నమోదైన అవినీతి, లంచం కేసులో తప్పించడానికే మోడీ అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో సమావేశం అయ్యాడని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం షాపూర్ నగర్ ఏఐటీయూసీ పొట్లూరి నాగేశ్వర్రావు భవన్ లో జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కూనంనేని సాంబాశివారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశాంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ అమెరికా వెళ్లి ట్రంపును కౌగిలించుకోవడం ధృతరాష్ట్ర కౌగిలిగా మారిందని కేవలం వ్యాపారస్తుల కోసం వెళుతున్నాడు కానీ అమెరికాను భారతదేశ పౌరులను సంకెళ్లు వేసి పంపిస్తుంటే కనీసం ఖండించకుండా ట్రంప్ ని పొగడడం మోడీకే చెల్లిందని, మోడీ విధానాల వల్ల భారతీయులకు అవమానకరంగా మారిందని, అదేవిధంగా దేశంలో మోడీ మత రాజకీయాల వల్ల ప్రజల మధ్య విద్వేషాలు పెరిగిపోయాయని, అంతేకాకుండా కుటుంబ సభ్యులను కూడా విడదీసి పరిపాలన సాగిస్తున్నాడని ఇలా కేవలం తన పదవి కోసం అనేక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని దీనిని కమ్యూనిస్టులు ప్రతిఘటిస్తారని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో కేసీఆర్ కమ్యూనిస్టుల గురించి నిన్న మాట్లాడడం చెల్లదని కెసిఆర్ తన రాజకీయాల గురించి మాట్లాడుకోవాలి కమ్యూనిస్టుల గురించి మాట్లాడే హక్కు లేదని ముందుగా తనని ఎన్నుకున్న ప్రజల కోసం ప్రతిపక్ష నాయకునిగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ అవలంబించినవిధానాలనఅవలంబిస్తున్నారని ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా తాత్సరం చేస్తుందని, వెంటనే ఆర్టీసీ కార్మికుల యూనియన్లను పునరుద్ధరించి ఎన్నికల నిర్వహించి ప్రజాస్వామ్యత వాతావరణాన్ని కల్పించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ వదిలిన చెక్కులను తొడుక్కొని అనేక నిర్ణయాలు తీసుకుంటుందని కావున వెంటనే అటువంటి విధానాలను సమీక్షించుకొని కమ్యూనిస్టులు సూచించిన విధంగా ప్రజా సంక్షేమ చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఇదే విధమైన ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కమ్యూనిస్టులు కచ్చితంగా పోరాడుతారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏర్పడి వందేళ్లు అయిన సందర్భంగా రాష్ట్రం యొక్క అన్ని జిల్లాలలో, మండలాలలో, గ్రామాలలో పార్టీని పునర్నిర్మాణం కోసం మహాసభ నిర్వహిస్తున్నామని, రాంబాబు రోజుల్లో ఖమ్మంలో ఐదు లక్షల మందితోటి అతిపెద్ద బహిరంగ సభను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ ప్రాంతంలో కుత్బుల్లాపూర్ లో జగద్గిరిగుట్ట ప్రాంతంలో 3000 ఎకరాలను 25వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాలను పంచిన చరిత్ర సిపిఐ కి ఉన్నదని, అదే ఉరవడిని కొనసాగిస్తూ నేడు కొద్దిలాపూర్ జగద్గిరిగుట్ట ప్రాంతంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు కొరకు సిపిఐ చేసిన పోరాట ఫలితంగా 25 ఎకరాలను కేటాయించడం జరిగిందని, పరికిచెరువు పరిరక్షణ కొరకు చేసిన ఉద్యమం వల్ల హైడ్రాధికారులు చెరువును పరిరక్షించడానికి చర్యలు మొదలుపెట్టారని ఇవి సిపిఐ సాధించిన ఫలితాలని, రానున్న రోజుల్లో బస్ డిపో ఏర్పాటు కొరకు, గురుకుల పాఠశాలల కొరకు ఉద్యమిస్తామని, గాజులరామారంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించడానికి కూడా సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. మేడ్చల్ జిల్లాలో కూడా రాబోవు స్థానిక ఎన్నికల్లో పార్టీని నిలబెట్టి అనేక స్థానాలను గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పతాకాన్ని కార్యాలయం ఎదురుగా ఆవిష్కరించడం జరిగింది. సమావేశానికి ముందు ప్రజా ఉద్యమాలలో అమరులైన వారికి సంతాపాన్ని తెలియజేయడం జరిగింది.కుత్బుల్లాపూర్ మండలం, షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో జరిగిన సిపిఐ మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వివిఎస్. బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ యూసూఫ్, జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శులు జీ. దామోదర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు

# అల్వాల్ డివిజన్ ఆనందరావు కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

## కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 20 :** 134 అల్వాల్ డివిజన్ ఆనందరావు నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించుట తన తక్షణ కర్తవ్యం అనీ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు . గురువారం అధికారులతో కలిసి కాలనీ వాసులతో అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజ్ సమస్య మూడు ఇళ్లకు ఉన్నదని అధికారులతో కలిసి ఎలాగా సమస్యను పరిష్కరిస్తారని తొందరలో పరిష్కరించాలని అధికారులను కోరారు. తదనంతరం చినరాయుని చెరువులో అంటమాలజిస్ట్ ఏ ఈ అనిల్ కుమార్ తో కలిసి మస్కిటో లావా సైడ్ ఆయిల్ బాల్స్ ను వేశారు. పరిసర ప్రాంతాలను దోమల నుండి విముక్తి కలిగించాలని వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి ఈ ప్రశాంతి, ఏఈ వరుణ్, జలమండలి మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, రాజు, రామారావు కాలనీ ప్రెసిడెంట్ డాక్టర్ హరిబాబు, వాసు శ్రీశైలం, శర్మ ,అంజేష్, ఆనంద్, ప్రకాష్, రేవతి, స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్ అరుణ్, సాజిద్ పాల్గొన్నారు.

# నేటి యువత స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 20, (నవభూమి ప్రతినిధి) :** నేటి యువత ఉద్యోగ అవకాశాల కోసం కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. గురువారం కేపీహెచ్ బీ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు వరలక్ష్మి, శంకర్ దంపతుల కుమారుడు సాయి తెల్లాపూర్ లో ఏర్పాటు చేసిన డ్రీమ్ కార్డెల్స్ (కలాల ఉయల) స్టూడియో ను ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి చేసినటువంటి ఈ ప్రయత్నం ఫలించాలని భవిష్యత్తులో మంచి ఫలితాలు పొంది తన కలలను నిజం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావుని వరలక్ష్మి, శంకర్ దంపతులు ఘనంగా సన్మానించి సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, డివిజన్ నాయకులు సులోచన, శ్రీహరి, మహేందర్, పావని,ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# వందకు వందశాతం ఓటుహక్కు వినియోగించుకోవాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, నవభూమి ప్రతినిధి–** రేపటి పౌరులను తీర్చిదిద్ది సమాజానికి దిక్సూచిగా ఉన్న ఉపాధ్యాయులు అధ్యాపకులు, పట్టభద్రుల కు జరిగే ఎన్నికలలో వందకు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో చరిత్ర సృష్టించాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. నల్లగొండలోని డా.బీ.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువుకున్నవారు, మేధావులు ఎంత పని ఉన్నా తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుని సాధారణ ఓటర్లకు మార్గదర్శకులుగా నిలవాలని కోరారు.

అభ్యర్థులు ఎవరూ నచ్చానీ పక్షంలో నోటాకు ఓటు వేయాలని, ఓటు ను ఎట్టి పరిస్థితుల్లో వృధా చేయవద్దని తెలిపారు.. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ కి ఓటర్ చైతన్యం పై కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. టీచర్స్ నియోజకవర్గం ఎన్నికలపై ఓటర్ల తో చర్చావేదిక నిర్వహిస్తామని, గ్రాడ్యుయేట్ నియోజకవర్గం ఓటర్లకు సెమినార్ నిర్వహిస్తామని తెలిపారు.

నిర్వహించే తేదీలను త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు పారదర్శకంగా ఎన్నికలు జరిగే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. మీడియా మిత్రులు 100 శాతం పోలింగ్ నమోదుకు పూర్తి సహకారం అందించాలని కోరారు ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో తాజాగా జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో వంద శాతం ఓటింగ్ నమోదుకు, పారదర్శకంగా ఎన్నికలు జరిగేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు విశేషంగా కృషి చేసినందుకు ఇటీవల గవర్నర్ పురస్కారం అందుకున్న జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుశర్ల సత్యనారాయణను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఓఎస్డీ ప్రో.అంజిరెడ్డి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తొకల సుధారాణి, డా.బీ.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ డా.అంతటి శ్రీనివాస్, మాధగోని భిక్షపతిగౌడ్, సమాచార పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు తాళ్ళ నిరంజన్, రేఖ్యానాయక్, కట్ట శ్రీనివాస్, మెట్టు మధు, శ్రీకాంత్, మహేష్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ రాష్ట్రంలో జరగనున్న ఎమ్మెల్సీ ఎలక్షన్స్ టీచర్స్ మరియు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల ఎన్నికల గురించి ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి మీడియా సమావేశం

# జేఎన్టీయూ హెచ్‌లో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 20, (నవభూమి ప్రతినిధి) :** బంజారాల గురువు ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 286 వ జయంతిని పురస్కరించుకొని గురువారం జేఎన్టీయూ హెచ్ లో భోగ్ బండారో కారక్రమము, మెరామ యాడి, సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి, కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ ట్యాక్స్ లవుడియా జీవన్ లాల్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, రిజిస్ట్రార్ కే.వెంకటేశ్వరరావు లు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవన్ లాల్ మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ జీవిత చరిత్ర గురించి, గోర్ బోలి గురించి, లక్మిష బంజారా యొక్క విశిష్టతను గురించి వివరించారు. జేఎన్టీయూ ఉపకులపతి డా. టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమకాలీన సమాజానికి ఎంత ప్రాసంగికమైనవో వివరించారు. శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆయన అనుచరులు రాజస్థాన్‌లో మొఘల్ దండయాత్రలకు వ్యతిరేకంగా చేసిన పోరాటం, వారి ధైర్యసాహసాలు, అటవీ ప్రాంతాల్లో సాగిన జీవితం గురించి చారిత్రక విశ్లేషణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ మాధవి కుమారి, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, సీనియర్ ప్రొఫెసర్ నిమ్మ నాయక్, ఆంజనేయ ప్రసాద్, బాలు నాయక్, రూప్ సింగ్, రాంజీ నాయక్, సైదా నాయక్, బంజారా విద్యార్థి సంఘం రాష్ట్ర చైర్మన్ ధారావత్ నరేందర్ నాయక్, వ్యవస్థాపకులు భూక్యా రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు లకావత్ భాను ప్రకాష్ నాయక్, జేఎన్టీయూ హెచ్ బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షులు ధరావత్ వినోద్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకాష్ నాయక్, శశికుమార్, సురేష్, జీవన్, రాహుల్, సింహాద్రి, గోపినాథ్, విష్ణు, మోహిత్, ప్రణీత, సంధ్య, శిల్ప, వైశాలి, అనుష, తేజస్విని, ఉష, దివ్య కళ్యాణి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమాముల గ్రామం గుట్టపై కొలువై ఉన్న శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయ14వ వార్షికోత్సవ వేడుకలుపెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు,ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ జెడ్పిటిసి కౌన్సిలర్లను పెద్దలను కొత్తపల్లి జైపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు.భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు జన సంద్రాన్ని తలపించాయి,ఈ సందర్భంగా కొత్తపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని స్వామివారి కరుణ కటాక్షాలు భక్తులందరిపై ఉండాలని ఆయన



ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బింగీ దేవదాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు పండుగల జయశ్రీ రాజు, విద్యా విజయేందర్,జక్కి యాదయ్య, గౌడ్ డైరెక్టర్లు పర్వత్ శ్రీనివాస్ రెడ్డి, బండ్ల గూడెం వెంకటేష్ గౌడ్, తులసి గారి బాలయ్య, సంఘీ బిక్షపతి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఇటుకల వెంకట్ రెడ్డి, కేసీ నరేందర్, ఎరుకల రాజేశ్వర్గౌడ్, బత్తుల యాదయ్య గౌడ్, పాడే జంగయ్య తదితరులు పాల్గొన్నారు,భక్తులు పసుమాముల గ్రామం నుండి కాకుండా పరిసర ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రిన్సిపల్ సెక్రటరీ, (మైన్స్ అండ్ జియాల విసిసిఎండితో పాటు,టిజిఎమ్‌డిసి జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లాలో పర్యటన

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, నవభూమి ప్రతినిధి-** ప్రిన్సిపల్ సెక్రటరీ, (మైన్స్ అండ్ జియాల వి సి సి ఎం డి తో పాటు, 20-2-2025 న టిజిఎమ్‌డిసి జయశంకర్ భుల్‌పల్లి జిల్లాకు ఒక పర్యటన చేశారు. బొమ్మపూర్/2024/1, ఎల్కేశ్వలం (పలుగులా 7) ఇసుక కాంట్రాక్టర్లు స్థానిక గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను కనుగొన్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇసుక కాంట్రాక్టర్లను వివరించారు, ఇసుక కాంట్రాక్టర్లను త్రవ్వాలి ప్రజలకు ఇసుక సరఫరాలో ఎక్కువ పరిమాణంలో ఇసుక ప్రాముఖ్యత ఉంది. ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్ జయశంకర్ భుల్‌పల్లితో సంకర్షణ చెందింది మరియు జిల్లా సిబ్బందిని మోహరించడం ద్వారా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడానికి అక్రమ ఇసుక వెలికితీత రవాణా పూర్తిగా ఆగిపోయేలా చూసుకోవాలి. జయశంకర్ భూపల్పాలీ రాష్ట్రంలో ఇసుక సంభవించే గరిష్ట సామర్థ్యాన్ని పొందడంతో కొత్త ప్రాంతాలను తెలుసుకోవడానికి జిల్లాలో ఇసుక లభ్యతను పెంచాలని ఆయన కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీచివరకు జిల్లా పరిపాలన, ఇసుక కాంట్రాక్టర్లు అధికారులను నుండి గనులు భూగర్భ శాస్త్రం టీజీఎం డి సినుండి ఆదేశించింది:

1. వెలికితీత పరిమాణాన్ని పెంచడానికి
2. ప్రజలకు ఇసుక అమ్మకాలను పెంచడానికి
3.రెండు లేదా మూడు ప్రాంతాలను తెలుసుకోవడానికి ఒక కోటి టన్నులు ఎక్కువ పరిమాణంలో ఉన్నాయి
4. అక్రమ రవాణాపై నిర్మాణ జాగరణను నిర్వహించడానికి.
5. ప్రజలకు సరసమైన ధర వద్ద ఇసుక సరఫరా చేయబడుతుందని నిర్ధారించడానికి

# వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 20, (నవభూమి ప్రతినిధి) :** వరకట్న వేధింపులతో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేపీహెచ్ బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కూకట్ పల్లి కేపీహెచ్ బీ కాలనీలో నివాసం ఉంటున్న వేణుగోపాల్ తో 2019 లో దీపికతో వివాహం జరిగింది. వీరికి 13 నెలల కుమారుడు ఉన్నాడు. అయితే వీరికి వివాహం అయినప్పటి నుండి తరచూ దీపికతో అదనపు కట్నం తీసుక రావాలని వేణు గోపాల్ గొడవ పడుతున్నాడు. దీంతో మంగళవారం సాయంత్రం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా మేడ్చల్ జిల్లా కలెక్టర్

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 20: (నవభూమి ప్రతినిధి)** డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా మేడ్చల్ జిల్లా కలెక్టర్ నుండి ప్రొసీడింగ్స్ ఆర్డర్ తీసుకున్న రవీందర్ శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా రవీందర్ నియమితులైన సందర్భంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి టిజిఓ 'ఎస్ 2025 డైరీ అందజేశారు. అనంతరం హన్మంతన్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ నుండి ప్రొసీడింగ్స్ ఆర్డర్ తీసుకున్న రవీందర్ ను శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్
## ప్రొ. టి. కిషన్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 20, (నవభూమి ప్రతినిధి) :** జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రొ. టి. కిషన్ కుమార్ రెడ్డిని గురువారం జేఎన్టీయు హెచ్ జెఏసి నేతలు ఆయన చాంబర్లో కలిసి శాలువాతో సన్మానించి, పూల కుండీ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జేఎన్టీయు హెచ్ జెఏసి చైర్మన్ బొట్ల బిక్షపతి విద్యార్థుల యొక్క పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ క్యాంపస్ ప్రాంగణంలో వైఫై అభివృద్ధి, అన్ని డిపార్ట్మెంట్లలో మౌలిక సదుపాయాలు, అధునాతన ల్యాబ్స్, ప్రొజెక్టర్స్, తాగునీటి సదుపాయం కల్పించడం, యూనివర్సిటీ అన్ని అనుబంధ కళాశాలల్లో శాశ్వత ఆచార్యులకు టీచింగ్ వర్క్లోడ్ కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశోధన ప్రాజెక్టులను చేపట్టాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిశోధన విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్ది వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. యూనివర్సిటీలో పేపర్లెస్ టెక్నాలజీ అభివృద్ధి, స్పోర్ట్స్, కల్చరల్, యన్.యస్.యస్, యన్.సి.సి లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలన్నారు. దీంతో వైస్ ఛాన్సలర్ సానుకూలంగా స్పందించి, విద్యార్థులు తరచూ యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని తెలిపారు. తాను ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను యూనివర్సిటీలో చేసే ప్రతి పనిని విద్యార్థులకు




ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దే బాధ్యత నామీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు డా.రాజేష్ ఖన్నా, చైర్మన్ డాక్టర్ బొట్ల బిక్షపతి, రాష్ట్ర అధ్యక్షులు బల్గర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్యం విక్రాంత్, జనరల్ సెక్రటరీ కె.దిలీప్, ఉపాధ్యక్షులు సంజయ్ పి. సుకుమార్ రెడ్డి, టి.తేజ, సోషల్ మీడియా ఇంచార్జీ సెక్రటరీలు ఆర్, యూనివర్సిటీ అద్యక్షులు ఆదిమల్ల పవన్ కుమార్, జనరల్ సెక్రటరీ వేణు, ప్రభాస్ వైస్ ప్రెసిడెంట్ హార్ష, ఆర్గనైజింగ్ సెక్రటరీ అభిరామ్, నర్సింహా, సాత్విక్, సెక్రటరీలు శివ కుమార్, విక్రాంత్, వాజీద్, లోకేష్ కోర్డీనేటర్లు సుబాషిష్, కార్తికెయ శర్మ, ముసద్దిక్, సభ్యులు జాశ్నవి, శిరిష, శ్రీ లక్ష్మీ, బెనర్జీ, జయచంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

- కార్మికుల సమస్యలను తీర్చడమే నా ముఖ్య ఉద్దేశం
- మిద్దెల జితేందర్




**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు తన కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు చంపాపేట ప్రధాన రహదారిలోని తన కార్యాలయంలో సేవాదళ్ నాయకులు కార్యకర్తలు కేబుల్ టీవీ ఆపరేటర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కార్మిక సంఘాల నాయకులు గురువారం కార్యాలయానికి వచ్చి తమ అభిమాన నాయకుడు మిద్దెల జితేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు గత 43సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉండి సేవ చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు ఏనాడు వేరే పార్టీలోకి వెళ్లలేదని కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నానని ఆయన అన్నారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా రాబోయే కాలంలో పార్టీని రాష్ట్రస్థాయి నుండి బూత్ స్థాయి వరకు బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు కేబుల్ ఆపరేటర్ల విషయానికొస్తే ఈరోజు డిజిటల్ యుగంలో దాదాపుగా పరోక్షంగా ప్రత్యక్షంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కేబుల్ ఆపరేటర్ల వద రెండు లక్షల కార్మికులు పనిచేస్తున్నారు ప్రభుత్వంతో మాట్లాడి కేబుల్ ఆపరేటర్ల విషయం ముఖ్యమంత్రితో మాట్లాడి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్లతో కేబుల్ ఆపరేటర్లు ఆదుకునే విషయంలో అదేవిధంగా జీఎస్టీ తగ్గించే విషయంలో పోల్ టాక్స్ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కేబుల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు కేబుల్ ఆపరేటర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్లు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్లు తెలిపారు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు గడుస్తున్నదని అప్పటినుండి అనేక సమస్యలు పరిష్కారంతోపాటు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ క్యాంపెనింగ్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి మహారాష్ట్ర స్పోక్ పర్సన్ రాకేశ్ శెట్టి లింగోజిగూడ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి కేబుల్ ఆపరేటర్లు కార్మికులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవల జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# పార్టీ పదవులు ప్రజాసేవకే వినియోగించాలి

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 20, (నవభూమి ప్రతినిధి) :** పార్టీ పదవులు ప్రజా సేవకే వినియోగించాలని అధికార దర్పానికి కాదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. ఇటీవల నియోజవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎండి సలీం బాల నగర్ లోని పార్టీ కార్యాలయంలో గురువారం బండి రమేష్ ని కలిసి పార్టీ ధృవపత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సలీం ను అభినందించారు. పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, మధు గౌడ్,




అస్లాం, కిట్టు, భరత్, నరేందర్, రంగస్వామి, ప్రణతి, బాలరాజ్, పర్వేజ్, వెంకటేష్, తోమస్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మహా కుంభమేళాలో పుణ్య స్నానం



కూకట్‌పల్లి, ఫిబ్రవరి 20, (నవభూమి ప్రతినిధి) : మహా కుంభమేళలో గంగా, యమున, సరస్వతి సంగమం లో కుటుంబ సమేతంగా కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మహా కుంభమేళాలో పుణ్య స్థానం ఆచరించారు

## మిద్దెల జితేందర్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన గోపాల్ ముదిరాజ్



ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి– ఈరోజు చంపాపేట్ డివిజన్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారి జన్మదిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ మరియు రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి మెట్టు వెంకటరెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## మీడియా అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 20, నవభూమి ప్రతినిధి– తెలంగాణ మీడియా అకాడమీ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని చాపెల్ రోడ్‌లోని మీడియా అకాడమీ భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కె. శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగింది. వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం, వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కింద మరణించిన వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వ సహకారంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ "న్యూస్‌పేపర్స్ ఆర్కైవ్స్"ను కొనసాగించాలని పాలక మండలి ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి కె. ధర్మయ్య, ఐ అండ్ పిఆర్ శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డాక్టర్ యాదగిరి కంభంపాటి, హైదరాబాద్‌లోని దూర్ దర్శన్ కేంద్రం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ పి.వి. సత్యనారాయణ, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామ్స్ హెడ్ ఎస్. రమేష్ సుంకసారి, తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు ఈ సమావేశానికి హాజరయ్యారు. హైదరాబాద్‌లోని చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగాధిపతి బి.వి. కృష్ణాజీ రావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు





# బిఆర్ఎస్ పార్టీ బల పడినట్లుగా సోషల్ మీడియాలో చేసుకుంటున్న ప్రచారం ఉత్తదే

- కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి
- దావోస్ పర్యటనలో రేవంత్ రెడ్డి గతంలో ఏ రాష్ట్రం సాధించలేని 2 లక్షల 25 వేల కోట్ల రూ. పెట్టుబడులను తీసుకొచ్చారు
- సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ పై వ్యతిరేక ప్రచారం చేసుకుంటూ, రోజు రోజుకు ప్రజల్లో పలుచన అవుతున్నారు



కూకట్‌పల్లి, ఫిబ్రవరి 20, (నవభూమి ప్రతినిధి) : సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ బల పడినట్లుగా చేసుకుంటున్నా ప్రచారం ఉత్తదేనని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ నేషనల్ పార్టీగా ప్రకటించుకొని దాంభికాలు పలికిన బీఆర్ఎస్ పార్టీ, ఏ రాష్ట్రంలో కూడా పోటీ చేయటం చేత కాలేదని హేళన చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో సైతం బిఆర్ఎస్ పోటీకి దూరంగా ఉండి పోటీ చేయటం లేదన్నారు. తెలంగాణలో మార్చిలో జరిగిన ఎంపీ ఎలక్షన్స్ బిఆర్ఎస్ పార్టీ ఒక ఎంపీ స్థానం కూడా గెలవలేక చతికల పడిందన్నారు. రేపు జరగబోయే పంచాయితీ లోకల్ బాడీ ఎలక్షన్లో కూడా దాదాపు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకత మొదలైంది అంటూ.. సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటూ, రోజు రోజుకు ప్రజల్లో పలుచన అవుతున్నారని ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి సుపరిపాలన లో సంక్షేమ పథకాలను విడుతల వారీగా అందుకుంటున్న ప్రజలు, క్షేత్ర స్థాయిలో అభివృద్ధి ని ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు తెలంగాణలో పోటీలో చేసినా కాంగ్రెస్ పార్టీని బలహీన పరచలేరని పేర్కొన్నారు. దావోస్ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గతంలో ఏ రాష్ట్రం సాధించలేని రెండు లక్షల 25 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను మన రాష్ట్రానికి తీసుకొచ్చి, శభాష్ అని మేధావుల నుండి ప్రశంసలను అందుకున్నారన్నారు. పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు కంటే ఎక్కువ పెట్టుబడును సాధించటం అసామాన్యమన్నారు. కాని పక్క రాష్ట్రం కంటే సీఎం రేవంత్ రెడ్డి వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారుల నుంచి మన్ననాలు పొందుతూ ఎక్కువ పెట్టుబడులు తెచ్చారని చెప్పారు.

# హైదరాబాద్‌లో అతి పెద్ద కజారియా వెటర్నిటీ కెరోవిట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం

- జూబ్లీహిల్స్ లో 15,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రీమియం టైల్స్ బాత్ వేర్ స్టోర్ ఏర్పాటు



హైదరాబాద్ ఫిబ్రవరి 20, నవభూమి ప్రతినిధి– మన దేశంలోనే అతిపెద్ద సిరామిక్ విట్రిఫైడ్ టైల్ తయారీదారుగా పేరున్న కజారియా మరో ముందడుగు వేసింది. హైదరాబాద్ లో అతిపెద్ద ఎటర్నిటీ కెరోవిట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ కార్యక్రమానికి రిషీ కజారియా (జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ – కజారియా సిరామిక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కజారియా బాత్‌వేర్ ప్రై. లిమిటెడ్) హాజరై ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కజారియా తయారు చేసే ప్రత్యేకమైన టైల్, బాత్, శానిటరీవేర్ కలెక్షన్ ను ప్రతీ కుటుంబానికీ అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని తెలిపారు. హైదరాబాద్‌లో నెలకొల్పిన ఈ మెగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను.. నానాటికీ విస్తరిస్తున్న వారి నెట్ వర్క్ కు మరో మైలురాయిగా అభివర్ణించారు. దేశ వ్యాప్తంగా వరల్డ్ క్లాస్ డిస్ ప్లేస్ ను అందుబాటులోకి తేవాలనే కజారియా ఆలోచనకు ఇది మరింత బలాన్ని చేకూరుస్తుందని చెప్పారు. ఎటర్నిటీ కెరోవిట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ స్పెషాలిటీస్ ను గమనిస్తే. 15,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేశారు. విస్తృతమైన కజారియా ఎటర్నిటీ టైల్స్, మన దేశంలోనే నంబర్ 1 జివిటి బ్రాండ్ %ఒ% ప్రీమియం కెరోవిట్ బాత్‌వేర్ ఉత్పత్తులు ఇక్కడ లభ్యమవుతాయి. ఇక, ఈ సెంటర్ ను రెండు జోన్లుగా విభజించారు. అందులో ఒకటి కజారియా లేటెస్ట్ గ్లేజ్డ్ విట్రిఫైడ్ టైల్స్ కోసం కేటాయించారు. ఇంకొకటి కెరోవిట్ హై క్వాలిటీ బాత్ వేర్ సొల్యూషన్స్ కోసం అందుబాటులో ఉంచారు. దీంట్లో క్రోమ్ ఫినిష్డ్ కుళాయిలు, బేసిన్లు, బాత్రూం ఫిట్టింగ్ ల శ్రేణుల ప్రత్యేకమైన ఆరమ్ కలెక్షన్స్ కనిపిస్తాయి. వీటితో పాటు అల్టిమా రేంజ్ లార్జ్ ఫార్మాట్ విట్రిఫైడ్ శ్లాబ్‌లు (1200%ఇ%2400 ఎం.ఎం వరకు), యునిటెర్రా ప్రొడక్ట్ రేంజ్, అధునాతన శానిటరీవేర్ సొల్యూషన్స్ వంటివి అందుబాటులో ఉంటాయి. కస్టమర్లు కటింగ్ ఎడ్జ్ డిజైన్లు, టెక్నాలజీలను ఒకే చోట పొందేందుకు ఇది వీలు కల్పిస్తుంది. కజారియా కొత్త ఎటర్నిటీ %ఒ% కెరోవిట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కేవలం ప్రొడక్ట్ డిస్ ప్లే కోసమే కాకుండా రిసోర్స్ సెంటర్ గా కూడా పని చేస్తుంది. ఇండస్ట్రీ నిపుణులు ఇక్కడ కస్టమర్లకు కావాల్సిన గైడెన్స్ ఇస్తారు. వారి ఇళ్లకు సరైన ప్రొడక్ట్స్ ఎంపిక చేసుకునేలా మార్గనిర్దేశం చేస్తారు. వినియోగదారులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

# బిల్లు చెల్లించాలి.. కానీ ఫుడ్ ఆర్డర్ చేయలేరు

(1వ పేజీ తరువాయి)ఈ విధానం పెద్ద కార్పొరేట్ మరియు ప్రైవేటు సంస్థలను ప్రోత్సహిస్తుంది కానీ సంక్షేమ లక్ష్యంతో పని చేసే విద్య తీసుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సమ్మేళనం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సంస్థలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సమ్మేళనలో కేరళ సీఎం. పినరయి విజయన్, కేరళ ఉన్నత విద్య శాఖ మంత్రి ఆర్. బిందు, కర్ణాటక మంత్రి ఎం.సీ. సుధాకర్ అవారే, తమిళనాడు నుంచి తిరు గోవి చేజియాన్, పంజాబ్ నుండి సర్దార్ హరోజ్ సింగ్ తోపాటు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తదుపరి ముగింపు ప్రసంగం చేస్తూ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు కలిసి నిజమైన సమాఖ్య ఆత్మకు రూపం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదుపరి సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్లో నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని తద్వారా రాష్ట్రాల తరఫున కార్యాచరణ ప్రణాళిక రూపొందించే అవకాశం ఉంటుందని తెలిపారు. భారత దేశ ప్రజాస్వామిక లక్షణమే వైవిధ్యం. ఈ ప్రాథమిక లక్షణాన్ని దెబ్బతీయకూడదని అన్నారు. సరైన మార్గాన్ని ఎంచుకునే అవకాశం రాష్ట్రాలకు ఉంది, సరైన నిర్ణయం తీసుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సమ్మేళనం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సమ్మేళనలో కేరళ సీఎం. పినరయి విజయన్, కేరళ ఉన్నత విద్య శాఖ మంత్రి ఆర్. బిందు, కర్ణాటక మంత్రి ఎం.సీ. సుధాకర్ అవారే, తమిళనాడు నుంచి తిరు గోవి చేజియాన్, పంజాబ్ నుండి సర్దార్ హరోజ్ సింగ్ తోపాటు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు మహా కుంభమేళాలో పుణ్యస్నానం



**హైదరాబాద్, ఫిబ్రవరి 20 నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు మహా కుంభమేళ సందర్భంగా ప్రయాగరాజ్ వద్ద త్రివేణి సంగమంలో పుణ్యస్నాన మాచరించారు. మహా కుంభమేళ 144 సంవత్సరాలకొకసారి జరుగుతుందన్న విషయం తెలిసిందే. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగరాజ్ (అలహాబాద్)వద్ద గంగా, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదులు కలవడాన్ని త్రివేణి సంగమం అంటారు. మహా కుంభమేళ సందర్భంగా ఈ సంగమంలో స్నానం చేయడం పరమ పవిత్రమైనదని,పూర్వజన్మ సుకృతమని భావిస్తారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు గురువారం భక్తి ప్రపత్తులతో పుణ్య స్నానమాచరించి గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమ సమర్పించారు

## ప్రమాదకరంగా మారిన మూలమలుపు



**రాజేంద్రనగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 20, నవభూమి-** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం కాచారం నుండి రాయన్నగూడ వెళ్లే మార్గంలో ప్రమాదకరంగా మారిన మూలమలుపు దగ్గరే గుంతల మయంగా రోడ్డు తయారయింది. కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అసలే మూలమలుపు కారణంగా వాహనదారులు ఇబ్బంది పడుతుంటే మూలమలుపు దగ్గరే గోతి ఏర్పడడంతో అటువైపుగా వెళుతున్న వాహనదారుల అవస్థ వర్ణనాతీతంగా మారింది. తరచూ వేలాది వాహనాలు వెళుతున్నాడంతో రోజురోజుకు గుంత పెద్దగా మారి అటుగా వెళ్లే వాహనాలు పూర్తిగా గోతిలో పడి లేచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా రోజుల నుండి ఈ విధమైన గుంతలు ఏర్పడినప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు మాత్రం కన్నెత్తి చూడకుండా ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మూలమలుపు వద్ద ఏర్పడిన గుంతలను పూడ్చి రోడ్డు సరి చేయవలసిందిగా స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 20:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద ఎన్.టి.ఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ నగర్ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషిచెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు రెడ్డిపల్లి సుధాకర్,ఉపాధ్యక్షులు లక్ష్మి, కాలప్ప,ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్,కోశాధికారి బైపునేని మోహన్, శ్రీహర్ష,ప్రశాంత్ కుమార్,కోటేష్ యాదవ్, ప్రవీణ్ చారి గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# టీకేఎస్ మెగా స్పోర్ట్స్ సమాజ స్ఫూర్తికి గొప్ప వేడుక



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** టీకేఎస్ విజయవంతంగా ,టి కే ఎస్ మెగా స్పోర్ట్స్ అనే ఆసక్తికరమైన ఈవెంట్‌ను డిసెంబర్ 20, 2024, నుండి ఫిబ్రవరి 14, 2025 వరకు ఎనిమిది వారాల పాటు నిర్వహించింది. అనేక క్రీడా పోటీలు, పాల్గొనేవారి అద్భుత ప్రతిభను ప్రదర్శించేందుకు తగిన వేదికను అందించాయి, ఇది క్రీడాస్ఫూర్తిని, జట్టు పని సామాజిక ఆత్మను ప్రోత్సహించింది. ఈ ఈవెంట్‌లో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, మహిళల కోసం బాక్స్ క్రికెట్, చెస్ వంటి క్రీడలు నిర్వహించబడ్డాయి. చిన్నారుల కోసం చెస్ బ్యాడ్మింటన్ పోటీలు కూడా ప్రవేశపెట్టారు, తద్వారా చిన్న వయస్సులోనే ప్రతిభను ప్రోత్సహించడానికి అవకాశం కల్పించబడింది. రెండు నెలలపాటు ఉత్సాహభరితమైన పోటీలు జరిగి, ఆటగాళ్లు అసాధారణమైన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫిబ్రవరి 14, 2025న బౌల్డర్ సల్మియా వద్ద జరిగిన అంతిమ కార్యక్రమానికి ప్రముఖ భారత క్రికెటర్ బీసీసీఐ మాజీ సెలెక్టర్ ఎమ్మెస్ కే ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారి హాజరు ఈ ఈవెంట్‌కు మరింత ప్రతిష్ట తెచ్చింది క్రీడాభిమానులను ప్రేరేపించింది.క్రీడా పోటీలు మాత్రమే కాకుండా, అంతిమ దినంలో పురుషులు, మహిళలు చిన్నారుల కోసం యోగా ఫిట్‌నెస్ చాలెంజ్‌లు కూడా నిర్వహించబడ్డాయి. ఆరోగ్యాన్ని ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించేందుకు ఇది గొప్ప అవకాశం గా నిలిచింది. ఈ విభాగం విశేషంగా ఆదరణ పొందింది, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. ఎనిమిది వారాల పాటు ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు టీకేఎస్ కమిటీ సభ్యులు స్వచ్ఛంద సేవకులు అద్భుతంగా శ్రమించారు. అన్ని కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించబడటంతో, ప్రతి ఆటగాడికి పోటీ వాతావరణాన్ని అనుభవించేందుకు అవకాశం లభించింది. క్రీడాకారులను ప్రోత్సహించిన ప్రేక్షకుల స్పందన ఈ ఈవెంట్ విజయానికి ప్రధాన కారణం. వారి అనుకూలత సహకారం, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు కమిటీకి ప్రోత్సాహాన్ని అందించింది. అందరూ ఆనందంగా పాల్గొనేలా సదుపాయాలు, తగినంత ,రిఫ్రెష్మెంటులు అందుబాటులో ఉంచడం ఈవెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రీడలే కాకుండా, కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి అద్భుతమైన క్షణాలను పంచుకునే ఒక సామూహిక వేడుకగా ఇది రూపుదాల్చింది. టీకేఎస్ మెగా స్పోర్ట్స్ 2024-2025అత్యుత్తమ క్రీడా ఉత్సవంగా నిలిచి, ప్రతి వయస్సు వారికి క్రీడాపట్ల ప్రేమను పెంపొందించింది. సమిష్టి కృషి, క్రీడా పోటీలు, ఫిట్‌నెస్ కార్యకలాపాలతో ఇది అపూర్వమైన గుర్తింపు సాధించింది. భవిష్యత్తులో ఇంకా పెద్ద స్థాయిలో ఈవెంట్లను నిర్వహించేందుకు ఈ కార్యక్రమం దారితీసింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పాల్గొనేవారికి, ప్రేక్షకులకు, స్వచ్ఛంద సేవకులకు స్పాన్సర్లకు ,టీకేఎస్ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుంది. ఈ అనుభూతి ద్వారా, రాబోయే క్రీడా కార్యక్రమాల్లో ఇంకా మెరుగైన అవకాశాలు అందుబాటులోకి రావడం ఖాయం అన్నారు.

# మహిళా సాధికారతతోనే ఆర్థిక పరిపుష్టి

- **బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**
- **337 మంది విద్యార్థులకు ఒక్కొకరికి పదివేల చొప్పున రూ.26,72 లక్షల విలువ గల చెక్కులను అందజేత**

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 20:(నవభూమి ప్రతినిధి)** బహదూర్ పల్లిలోని కెఎం.పాండు ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కాలేజ్ ఆవరణలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మలబార్ నేషనల్ స్కాలర్షిప్ ప్రోగ్రాం కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై 337 మంది విద్యార్థినిలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 26.72 లక్షల రూపాయల విలువగల స్కాలర్ షిప్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అని, ఆడపిల్ల విద్యాభివృద్ధితోనే కుటుంబం ఆర్థిక పరిపుష్టిని సాధిస్తుందని నమ్మి ఆడపిల్లల విద్యకై జాతీయ స్థాయి స్కాలర్ షిప్ కార్యక్రమాన్ని మహిళల సాధికారతకై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 95,000 మందికి స్కాలర్ షిప్పులను అందించడం, నేడు మరో మారు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలోని 337 మంది విద్యార్థినులకు 26.72 లక్షల రూపాయలను స్కాలర్ షిప్ రూపంలో అందించడం అత్యంత అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఆడపిల్లల విద్యాభివృద్ధికై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు చేపట్టే ప్రతి కార్యక్రమానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ జోనల్ హెడ్ షణీబ్.కె, కూకట్ పల్లి స్టోర్ మేనేజర్ మహమ్మద్ ఇర్ఫాన్, కె.పి.హెచ్.బి స్టోర్ మేనేజర్ శ్రీనివాస్. కెఎన్, మార్కెటింగ్ హెడ్ రాకేష్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జాయిన్ సెక్రెటరీ డాక్టర్ ఆర్. జోత్స్న రాణి, కుత్బుల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ, ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ మైమూన్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నాగేంద్రరావు, కూకట్పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటయ్య, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.









# ఏపీ అక్రమంగా తరలిస్తున్న కృష్ణా నీళ్ల తరలింపు

■ నిర్లక్ష్యంతో మొద్దు నిద్ర నటిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు

■ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్



**హైదరాబాద్, ఫిబ్రవరి 20, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ రాష్ట్ర సాగు నీరు, తాగు నీరు ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలుగుతుంటే కాంగ్రెస్ పార్టీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది.లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. వేసవిలో తాగునీటి సమస్య ఎదురయ్యే ప్రమాదం ఉంది. తెలంగాణ సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంతటి నష్టం జరుగుతుందో ఇవాళ కళ్ల ముందు కనబడుతున్నది. సాగర్ కుడి కాల్వ నుంచి ఏపీ ప్రభుత్వం రోజు 10వేల క్యూసెక్కుల నీళ్లు తరలించుకుపోతుంటే, తెలంగాణ ప్రభుత్వం చేవచచ్చి, చేష్టలుడిగి చేతులు కట్టుకొని చూస్తున్నారు. నీళ్ల మంత్రి నీళ్లు నములుతున్నడు. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ భూభాగానికి నీళ్లు మళ్లించిన ప్రభుత్వం బీఆర్ఎస్ అయితే, చేతగాక నీళ్లు నములుతున్న ప్రభుత్వం ఇవ్వాళ కాంగ్రెస్. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుంటుంటే ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి బెల్లం గొట్టిన రాళ్లలాగా చలనం లేకుండా పడి ఉన్నరు. కృష్ణా జలాల్లో ఏపీ తాత్కాలిక వాటా 512 టిఎంసీలు, కానీ ఇప్పటి వరకు 657 టీఎంసీలు తరలిస్తే మీ నోరు పెగలదా? మిమ్మల్ని ఎన్నుకున్నది ఎందుకు? గడిచిన 25 రోజుల్లోనే 60 టిఎంసీలు తరలించారు. అంటే రోజుకు రెండు టిఎంసీలు. తెలంగాణ నీటి ప్రయోజనాలు పట్టని కాంగ్రెస్, తెలంగాణ ప్రజల పాలిట పెను శాపం. సీఆర్పీఎఫ్ బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆనాడు అసెంబ్లీలో తీర్మానం చేసినం. నాగార్జున సాగర్ ను తెలంగాణ ఆధీనంలోకి తీసుకోవాలని కోరినం. నవంబర్ 30, 2023 నాడు ఏ స్టేటస్ లో ఉందో, అదే స్టేటస్ ఉండాలని తీర్మానం చేసినం. ఏడాది నుంచి చేతుల్లోకి తీసుకోవడంలో కాంగ్రెస్ ఫెయిల్. మన చేతిలో ఉండే కుడి కాల్వ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులు ఏపీ తీసుకుపోరు కదా. మీ చేతగాని తనం, నిర్లక్ష్యం వల్ల తెలంగాణకు పెద్ద దెబ్బ తగిలే ప్రమాదం ఉన్నది.

సీఆర్పీఎఫ్ బలగాల చేతిలో ఉన్న ప్రాజెక్టు నుంచి ఏపీ ఇష్టారాజ్యంగా నీళ్లు తరలిస్తున్నది. కేంద్ర ప్రభుత్వాన్ని అడుగవు, చంద్రబాబును అడుగవు. చంద్రబాబును అడిగే ధైర్యం లేదు. కేంద్రం ను అడిగే దమ్ము లేదు. ఎగురుమంటే విపక్షం మీద వికారపు భాషలో జానెడు జానెడు ఎగురుతడు. ఎగరాల్సిన చోట ఎగరటం చేతనైతలేదు. తెలంగాణ సాగు నీటి, తాగు నీటి అవసరాలకు నిల్వ ఉంచాల్సిన నీటిని ఏపీ తరలిస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.ఈ ఏడాదికి కృష్ణాలో 1010 టీఎంసీల నీళ్లు వచ్చాయి. తాత్కాలిక ఒప్పంద ప్రకారం అనుకున్నా ఏపీ 666 టీఎంసీలు రావాలి. కానీ ఏపీ ఇప్పటికే 657 టిఎంసీలు వాడింది.ఏపీకి మిగిలిన హక్కు కేవలం 9 టీఎంసీలే ఇవ్వాళ కూడా సాగర్ కుడి కాల్వలో 10వేల క్యుసెక్కులు పోతున్నయి. తెలంగాణకు ఆ రేషియో ప్రకారం చూసిన 343 టీఎంసీల నీళ్లు తెలంగాణకు రావాలి. ఈరోజుకు తెలంగాణ వాడుకున్నది ఎంత అంటే 220 టీఎంసీ మాత్రమే. ఇంకా తెలంగాణకు 123 టీఎంసీలు రావాలి. 123 మరియు 9 టీఎంసీలు కలిపితే 132టీఎంసీ. శ్రీశైలం, సాగర్ లో కలిసి ఉన్న నీళ్లు 100 టీఎంసీలు. ఈ వందలో ఏపీ తరలిస్తూ ఉన్నది. తెలంగాణ నష్ట పోతున్నది. కాంగ్రెస్ గుడ్లు అప్పగించి చూస్తున్నది. పీ నుంచి తెచ్చుకున్న మీ అడ్వైజర్ ఏం చేస్తున్నడు. ఇంజినీర్లు ఏం చేస్తున్నరు. నీటి పారుదల శాఖ మంత్రి, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నడు

నాగార్జున సాగర్ ఎండీడీఎల్ 510, ఈరోజు ఉన్నది 50 టీఎంసీలు. శ్రీశైలం ఎండీడీఎల్ 834, ఈరోజు ఉన్నది 50టీఎంసీలు. రెండు కలిపి మొత్తం 100 టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్నయి. ఉన్నయి తక్కువ తెలంగాణకు రావాల్సింది ఎక్కువ. ఇప్పటికైనా కళ్లు తెరవండి. అన్యాయం అడ్డుకోండి. యాసంగి పంటకు నీళ్లు ఇస్తమని కోట్లు పెట్టి పత్రికల్లో యాడ్స్ ఇచ్చారు. సాగర్ ఎడమ కాల్వ కింద నల్గొండలో లక్షా 45 వేల ఎకరాలు, సూర్యపేటలో 2లక్షల 35వేల ఎకరాలు, ఖమ్మంలో 2లక్షల పైగా ఎకరాలు, మొత్తంగా 6లక్షల 38వేల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నరు. నాలుగు తడుల నీళ్లు ఇస్తే గాని పంటలు పండవు. దాదాపు 30, 35 టీఎంసీల నీళ్లు కావాలి. ఏఎంఆర్ ఎస్ఎల్బీసీ కింద 2లక్షల 40వేల ఎకరాల్లో పంట వేసారు. ఈ పంటలకు కూడా మూడు నాలుగు తడుల నీళ్లు ఇవ్వాలి. ఖమ్మం, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యపేట, హైద్రాబాద్ డ్రింకింగ్ వాటర్ నాగార్జున సాగర్ పై ఆధారపడి ఉంది. ఇప్పటికైనా కండ్లు తెరవండి. రైతుల పంటలు కాపాడాలంటే తక్షణం కేంద్రం మీద ఒత్తిడి తేవాలి. ఏపీ జలదోపిడిని తక్షణం అడ్డుకోవాలి. కేఆర్ఎంబీ ఆఫీసు ముందు ధర్నా చేద్దాం పదండి. పోదాం పదా కేంద్ర జలశక్తి మంత్రి కార్యాలయం ముందు ధర్నా చేద్దాం. మీకు చేతగాకుంటే మీ వెంట మేమూ వస్తాం. అఖిల పక్షాని తీసుకుపోండి. మిమ్మల్ని గెలిపించింది పంటలు ఎండగొట్టడానికా, తాగు నీటి కోసం ప్రజలు గోస పడడానికా. తక్షణమే సాగర్ కుడి కాల్వకు నీళ్లు విడుదల ఆపాలి. ముచ్చుమర్రి నుంచి తోడుతున్న నీళ్లను ఆపాలి. పోతిరెడ్డి పాడు ద్వారా తరలిస్తున్న నీటిని ఆపాలి. ఉన్న 100 టీఎంసీలన్నా మనం తెచ్చుకుంటే మన పంటలు ఎండవు. కొద్దో గొప్పో సర్దుకొని వ్యవహారం నడిపించవచ్చు. పంటలు దెబ్బతినడం కాదు, తాగు నీళ్లు కూడా లేని పరిస్థితి వస్తుంది. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం, ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తున్నది. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నది. ఏపీ ఇష్టం ఉన్నట్లు నీటిని తరలిస్తున్నది. బీఆర్ఎస్ అధికారంలో ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి ఇక్కడ అధికారంలో ఉండటంతో నీటి తరలింపు సులువు అయ్యింది. పార్లమెంట్ లో బిఆర్ఎస్ ఉంటే మా వాళ్లు దద్దిరిల్లింప చేసేవాళు . తెలంగాణ అంటేనే బీఆర్ఎస్, బీఆర్ఎస్ అంటేనే తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ చెరో 8 మంది గెలిచి ఏం ప్రయోజనం.ప్రశ్నించే గొంతు పార్లమెంట్ లో లేదు. కాంగ్రెస్ కు సోయి లేదు, బిజెపికి పట్టి లేదు, రెండు పార్టీలు తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయి. కేంద్రంలో తనకున్న తిరుగులేని బలం వల్లనే చంద్రబాబు నాయుడు ఇష్టారీతిన జలదోపిడి చేస్తున్నడు. తెలంగాణ ముఖ్యమంత్రి ఆ జలదోపిడిని ప్రశ్నించకుండా, అడ్డుకోకుండా పరోక్షంగా సహకరిస్తున్నడు.రేవంత్ వైఖరి ఎంత బేలగా, ఎంత హాస్యాస్పదంగా ఉందంటే త్రిమెన్ కమిటీ సమావేశాన్ని డిమాండ్ చేసేంత సత్తా కూడా లేదు. ప్రతి సంవత్సరం కేఆర్ఎంబీ పరిధిలోని ఉమ్మడి ప్రాజెక్టులకు సంబంధించి నీటి వినియోగానికి త్రిమెన్ కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఏడాది ఇంతవరకు త్రిమెన్ కమిటీ మిటింగ్ పెట్టలేదు. అంటే బోర్డు వ్యవహారం ఎంతగా దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బోర్డు కేంద్రం కంట్రోల్ లో ఉందా, ఏపీ కంట్రోల్ లో ఉందా అనుమానం వస్తున్నది. కేంద్రం రెండు రాష్ట్రాలను ఎందుకు సమానంగా చూడటం లేదు. త్రిమెన్ కమిటీ మీటింగ్ పెట్టకుంటే రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేయాలి కదా. ఎందుకు చేయడం లేదు? బోర్డు పై సీరియస్ గా ఒత్తిడి చేయరు. త్రిమెన్ కమిటీ మీటింగ్ పెట్టుమని డిమాండ్ చేయరు. నీళ్ళు తరలించుకు పోతుంటే శిలా విగ్రహాల్లాగా పడి ఉంటరు. ప్రేక్షక పాత్ర వహించడానికా మిమ్మల్ని ఎన్నుకున్నది.

అప్పుడే నీటి ఎద్దడి ప్రారంభమైంది. సాగు నీటి కోసం సాగర్ ఆయకట్టు రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నరు. నేను బీజేపీని కూడా అడుగుతున్నా 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నరు. ఎందుకు ఎత్తుక తిననా? మొత్తుకు సావనా? కేంద్రం మంత్రిగా ఉండి కిషన్ రెడ్డి .. ఏం చేస్తున్నారు. మీకు బాధ్యత లేదామీకు ఏపీ చేస్తున్న జలదోపిడి కనబడటం లేదా కృష్ణా బోర్డు మీ పరిధిలోనే ఉన్నది. మీరు ఆర్డర్ వేస్తే ఏపీకి తరలిపోతున్న నీళ్లు ఆగవా? ఏపీ జలదోపిడి కిషన్ రెడ్డి కి కనబడటం లేదా సికింద్రాబాద్ ప్రజలు కూడా తాగు నీటి సమస్య ఎదుర్కుంటారు మీరు ఏపీ నీళ్లు తరలింపుపై రివ్యూ చేయండి. త్రిమెన్ కమిటీ ఎందుకు ఈ సారి సమావేశం కాలేదు.కమిటీ నిర్ణయించకుండా నీళ్ల తరలింపు ఎలా అని ప్రశ్నించండి.మీ ప్రతాపం మా మీదనేనా. సీఆర్పీఎప్ బలగాలు తక్షణం తొలగించాలని కిషన్ రెడ్డి ని కోరుతున్నా. కేసీఆర్ సాగర్ ను తెలంగాణ ప్రభుత్వం పరిధిలో ఉంచేందుకు కొట్లాడారు. మీరు ఎందుకు కొట్లాడటం లేదు. ప్రాజెక్టులకు అనుమతులు సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అవుతున్నది.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు చణాకా కొరటా, చిన్న కాళేశ్వరం, గూడెం ప్రాజెక్టు ఇలా అనేక ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చాం. అనుమతులు కాదు కదా, చివరి దశలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులను సాధించడం లేదు. డిపిఆర్ లు వాపస్ అవుతున్నయి.పాలమూరు ప్రాజెక్టు, వార్ధా, కాళేశ్వరం మూడో టీఎంసీ డీపీఆర్ వెనక్కి వచ్చింది. సీతమ్మ సాగర్ కు అన్ని అనుమతులు తెచ్చినం. చివరి అనుమతి రావాల్సి ఉంటే, టెక్నికల్ అడ్వైజరీ కమిటీ రిజెక్ట్ చేసింది.సమ్మక్క సాగర్ పరిస్థితి అట్లనే ఉన్నది. ప్రాజెక్టులకు అనుమతులు తేరు, ఉన్న నీటి కేటాయింపులను సక్రమంగా వినియోగించరు. ఉద్దేశ్యపూర్వకంగా మేడిగడ్డను పండబెట్టిన్రు. ట్టిగ చేస్తే ఆరు నెలల్లో చేసే పని. కాళేశ్వరం కూలి పోయిందని దొంగ ప్రచారం చేసారు. కాళేశ్వరంలో అనేక భాగాల ఉన్నయి. ఏడు బ్లాకుల్లో ఒక బ్లాకులో ఒక పియ్యర్ కుంగింది. ాన్ని రిపేర్ చేయకుండా చోద్యం చేస్తున్నారు.తులు నీళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తున్నరు. ంత్రతో రిపేర్లు ఆలస్యం చేసి రైతుల నోట్లో మట్టి కొడుతున్నరు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే సీఎం చోద్యం చూస్తున్నరు.

# సమారిటన్ పబ్లిక్ స్కూల్స్ బ్రాంచ్ సమీపంలో చెట్ల పునర్ వ్యవస్థీకరణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 20, నవభూమి ప్రతినిధి–** పర్యావరణ సంరక్షణ మరియు పట్టణాభివృద్ధి పట్ల కట్టుబాటు రూపంగా, సమారిటన్ పబ్లిక్ స్కూల్స్ బ్రాంచ్ సమీపంలోని ప్రాంతం నుండి నాలుగు చెట్లు బృందం ద్వారా విజయవంతంగా పునర్ వ్యవస్థీకరించబడ్డాయి. ఈ కార్యక్రమం, ప్రకృతిని సంరక్షిస్తూ పట్టణ అభివృద్ధికి సహకరించే తెలంగాణ ప్రభుత్వ ఆలోచనను ప్రతిబింబిస్తోంది. ఈ గొప్ప కార్యక్రమాన్ని ముందుండి నడిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రభుత్వ అంకితభావాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా చూపిస్తోంది. పచ్చని మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తును సాకారం చేయడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోంది. పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసడర్, రాష్ట్ర సలహాదారు, మరియు లోటస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ అయిన లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారికి ప్రత్యేక అభినందనలు. పర్యావరణ అవగాహనను ప్రోత్సహించడంలో ఆయన నిరంతర కృషి మరియు నాయకత్వం నిజంగా ప్రేరణాత్మకం. సమారిటన్ పబ్లిక్ స్కూల్స్, బ్రాంచ్, , సికింద్రాబాద్, హైదరాబాద్ లో, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ, వారిలో ఎకో స్నేహిత భావాలను పెంపొందించడంలో మేము నమ్మకం కలిగి ఉన్నాము. ఈ చెట్ల పునర్ వ్యవస్థీకరణ కార్యక్రమం విద్యార్థులకు మంచి నేర్చుకునే అవకాశం కల్పించింది. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్ల పాత్రను వివరించడంలో ముందంజలో ఉన్నాము. ప్రభుత్వం మరియు సమాజ నేతల చొరవను ప్రత్యక్షంగా చూసిన మా విద్యార్థులు గర్వపడడం మాత్రమే కాకుండా, పర్యావరణ స్థిరత్వం పట్ల బాధ్యతా భావాన్ని కలిగి, స్వచ్ఛందంగా సహకరించాలనే ఉద్దేశ్యంతో ముందుకు సాగుతున్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు జరగాలని కోరుకుంటున్నాము. సమారిటన్ పబ్లిక్ స్కూల్స్, బ్రాంచ్ ఎల్లప్పుడూ పర్యావరణ అనుకూల విధానాలను ప్రోత్సహిస్తూ, భవిష్యత్తు పౌరులను బాధ్యతాయుతంగా తీర్చిదిద్దడంలో కట్టుబడి ఉంది. మరింత సమాచారం కోసం సంప్రదించండి:సమారిటన్ పబ్లిక్ స్కూల్స్, బ్రాంచ్ , సికింద్రాబాద్, హైదరాబాద్ ఆయన కోరారు.







# పరికి చెరువులో అక్రమ నిర్మాణాలను కూల్చి వెలసిన హైడ్రా అధికారులు, సిబ్బంది





**కుత్బుల్లాపూర్ -ఫిబ్రవరి20: (నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భూదేవి హిల్స్ కు ఆనుకొని పరికిచెరువు వద్ద నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు.స్థానికుల ఫిర్యాదు మేరకు ఆక్రమణల పై విచారణ చేపట్టి ఆక్రమణలను జేసిబిలతో తొలగిస్తున్న అధికారులు తొలగించారు. హైడ్రా అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు

# జబర్దస్త్ గడ్డం రాజమౌళికి సన్మానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, నవభూమి ప్రతినిధి-** మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు, సినీ నటుడు,జబర్దస్త్ గడ్డం రాజమౌళిలి కి లిన్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ వారిచే గౌరవ డాక్టరేట్లి వచ్చిన సందర్భంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న లిహీరో బోలే షావలిలి, లిసిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథిలి, లిసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారధి రెడ్డిలి, లు మాట్లాడారు. అనంతరం లిడాక్టరేట్ పొందిన జబర్దస్త్ రాజమౌళిలి కి లిసిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగిందిలి. ఈ కార్యక్రమంలో లిబి.విజయ సారథి బి.అజయ్ సార్ రెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్, ఆబోతు అశోక్, వికాస్, రాణిలి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు, తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 20, నవభూమి-** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవపల్లి పరిధిలోని భవాని, ఋషి కాలనీలో నిర్వహించిన టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ మూడో వార్షికోత్సవ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ ఇంత మంచి ఐక్యతతో కూడి మూడవ వార్షికోత్సవం జరుపుకుంటున్న టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఐక్యత ఉంటే ఏదైనా సాధించవచ్చు అని దానికి మీరే ఒక నిదర్శనంగ భావిస్తున్నానని,డివిజన్ పరిధిలోని మెకానిక్ ఐక్యతగా ఉండి ఏదైనా



సాధించుకోవాలని తెలిపారు. అసోసియేషన్ కు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని బిజెపి పార్టీ అండగా ఉంటుందని కమిటీ సభ్యులకు తెలిపారు.కార్యక్రమంలో అధ్యక్షులు పి సత్యనారాయణ, ఉపఅధ్యక్షులు నరసింహారావు, బొల్లా రామకృష్ణ, జి వినోద్ కుమార్, కృష్ణ,సంతోష్, మెకానిక్ సంఘ సభ్యులు పాల్గొన్నారు



# విశాల్‌గౌడ్ కువరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు దుబాయిలో ప్రదానం

■ భారత ప్రభుత్వ కేంద్రమంత్రి రామదాస్ అథవలే




**హైదరాబాద్- ఫిబ్రవరి 20: (నవభూమి ప్రతినిధి):** హైదరాబాదులో చేసిన సామాజిక%-% రాజకీయ సేవా కార్యక్రమాలకుగాను యువనాయకుడు, సేవాభావి కెపి విశాల్‌గౌడ్‌కు ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ భారత ప్రభుత్వ కేంద్ర మంత్రి రామదాస్ అథవలే చేతుల మీదుగా గురువారం బహుకరించింది. లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ ప్రపంచవ్యాప్తంగా 40 దేశాల్లో 2024వ సంవత్సరంలో అత్యుత్తమ సామాజిక సేవలను అందించిన వారిని దుబాయిలోని పామ్ జుమేరియా హెటెల్‌లో జరిగిన అవార్డుల బహుకరణ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.

యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఛాంబర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి హామీద్ మొహమ్మద్ బిన్ సాలెం, దుబ్కె వరల్డ్ ట్రేడ్ సెంటర్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు మాహిర్ అబ్దుల్‌కరీమ్ జుల్ఫర్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ అడ్వోకేట్ సంతోష్ శుక్లా, మిడిల్ ఈస్ట్ అధ్యక్షుడు డా. జితేంద్ర మత్లాని, యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ అల్ మఖ్తూమ్ ఫౌండేషన్ ట్రస్టీ మిర్జా అల్ సాహెగ్, యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ వైమానిక దళం కార్యనిర్వాహక డ్కెరెక్టర్ మొహమ్మద్ మాజ్మీ, డా. బహార్ అల్ హూదీ, ఇబ్రహీం యాహూద్ ఇతరుల



సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.కెపి విశాల్‌గౌడ్ 2010 నుంచి సుమారు ఒకటిన్నర దశాబ్దంగా హైదరాబాదు నగరంలో అనేక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ వచ్చారు. అనేక సంఘటనల్లో ఎప్పుడూ బాధితుల పక్షాన అండగా నిలుస్తూ వచ్చారు. ముఖ్యంగా ఆయన ప్రతి ఏటా వరదలు వచ్చినపుడు, కరోనా సమయాల్లో రాత్రింబవళ్ళు తన వద్ద వున్న వందలాది వాలంటీర్లు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా సేవలందించారు. వరదల్లో ఇళ్ళతో సహా నీట మునిగినపుడు వేలాది మందికి రాత్రికి రాత్రే భోజనాలను సమకూర్చడం, తాగునీటిని అందించడం, వారికి తాత్కాలికంగా దుప్పట్లు పంపిణీ చెయ్యడం, తాత్కాలిక పునరావాస కార్యక్రమాలు నిర్వహించడం వంటివి చేశారు. అయితే వీటన్నింటిని ఆయన ప్రచారానికి దూరంగా బాధితులకు అండగా నిలిచి సమకూర్చడం జరిగింది. వీటికి సంబంధించిన వివరాలు సేకరించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ కెపి విశాల్ గౌడ్‌కు ఇంటర్నేషనల్ పక్సలెన్స్ అవార్డును బహుకరించింది

# వివిఆర్ కార్స్ టార్స్ ట్రావెల్స్ పేరుతో విక్రయిస్తున్న ప్రధాన సుత్రధారి ముఠా, ప్రధాన నిందితుడు అరెస్టు

■ 26 కార్లు స్వాధీనం,మరో ముగ్గురు అరెస్టు








**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 20: (నవభూమి ప్రతినిధి)** జల్సాలకు అలవాటుపడి ఈజీగా డబ్బులు సంపాదించాలనే తలంపుతో వివిర్ కార్ టూర్స్ ట్రావెల్స్ పేరుతో కార్లను అద్దెకు తీసుకొని వాటిని విక్రయిస్తున్న చీటర్స్ ముఠా ప్రధాన సూత్రదారిని అరెస్టు చేసి వారి అతని వద్ద నుండి 26 కార్లు స్వాధీనం, మరో మగ్గురు పరారీ.అంబేద్కర్ కోనసీమ జిల్లా కు చెందిన విశ్వపణీంద్ర జీవనోపాదికై అతను గాజులరామారం దేవేందర్ నగర్ లో వివిఆర్ కార్ టూర్స్ ట్రావెల్స్ సంస్థ ను ప్రారంభించారు.అద్దె చెల్లింపులు హామీ ఇస్తూ కార్ యజమాని శశిధర్ తో వాహన లీజు ఒప్పందాలు చేసుకొని రెండు మూడు నెలలు అద్దె చెల్లించి ఆపై అద్దెలు ఆపివేసాడు. దీంతో కార్ యజమాని అద్దె చెల్లించకుండా తప్పించుకు తిరుగుతూ చివరికి తన కార్యాలయాన్నిమూసివేసిపరారయ్యాడు.దీంతో భాదితులు జగద్గురి గుట్ట పోలీసులకు పిర్యాదు చేసాడు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విశ్వపణీంద్రను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా తీగె లాగితే డొంక కదిలినట్లుగా గా అతను అనేక మందితో అద్దె ఒప్పందాలు చేసుకొని కార్ల తో ఉడాయించి వాటిని విక్రయించినట్లు గా గుర్తించారు. ఈ కుంభకోణంలో మరో ముగ్గురు రమణ,సత్యనారాయణ,వెంకటేష్ లు ఉన్నట్లు పోలీసులు తేల్చారు.. వారు ముగ్గురు పరారీలో ఉన్నారు.తనఖా పెట్టిన కొన్నింటిని తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రంలో తక్కువ ధరకు విక్రయించిన 26 కార్లు ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ దాదాపు 2.5 కోట్ల రూపాయల వరకు ఉండవచ్చని అంచనా. నిందితుని అరెస్టు చేసి రిమాండుకు తరలించి మరో ముగ్గురి నిందితుల ఆచూకికై దర్యాప్తు చేస్తున్నారు. కేసును చేదించిన బాలనగర్, జగద్గిరిగుట్ట పోలీస్ టీంను బాలనగర్ డిసిపి సురేష్ కుమార్ ప్రెస్ మీట్ లో అబినందించి రివార్డ్ లు అందచేశారు

# ఎన్టీఆర్ నగర్ అభివృద్ధికి సహకారం:కాంగ్రెస్ నేత

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 20: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎన్టీఆర్ నగర్ లో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు ఈరోజు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి,తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 20:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. స్థానిక సమస్యలను పరిష్కరిస్థానాని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గం అభివృద్దే నా ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,సంక్షేమ సంఘాల నాయకులు,అభిమానులతో పాటు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ప్రజాప్రతినిధులు



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 20: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు వివాహ వేడుకలు మరియు పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## వరి పంట బోనస్ రైతు బ్యాంక్ ఖాతాలో వెంటనే జమ చేయాలి

**వీపనగండ్ల ఫిబ్రవరి 21 నవభూమి–** వీపనగండ్ల మండలం సిపిఎం బొల్లారం గ్రామ కార్యకర్తల సమావేశం సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరి పంటకు బోనస్ ఇస్తామని ప్రకటించడం జరిగింది. క్వింటాల్ కు 500 రూపాయలు ఇస్తామని వాగ్దానం చేయడం జరిగింది. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ప్రారంభంలో మాత్రమే10 శాతం రైతులకు మాత్రమే వరి బోనస్ డబ్బులు ఇవ్వడం,90 శాతం రైతులకు ఇప్పటికీ వరి బోనస్ డబ్బులు రాక ఆందోళన గురవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ప్రతి రైతుకు, వరి బోనస్ డబ్బులు రైతు బ్యాంకు ఖాతాలో జమ వారు డిమాండ్ చేశారు

## ఆరోగ్య భద్రతనిచ్చేది సీఎం సహాయ నిధి: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 20:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన జి. రామా రావు, చింతల్ ప్రాంతానికి చెందిన బి.శ్రీనాథ్ లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి జి. రామారావు తండ్రి జి. లక్ష్మయ్య రూ.2,00,000/-, బి.శ్రీనాథ్ తండ్రి బి.యాదగిరి రూ.2,00,000/- లకు ఎల్ఓసీ మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందన్నారు.

## మహిళలకుఉచితక్యాన్సర్ పరీక్షలు ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 20:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో ఈరోజు గ్రాన్యూల్స్ ఇండియా ఏఐజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ స్క్రీనింగ్ యూనిట్ ను ప్రారంభించిన దుండిల్ మున్సిపల్ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచితంగా కాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్న గ్రాన్యూల్స్ ఏఐజీ హాస్పిటల్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు







## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన లేబర్ సెల్ సభ్యులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 20:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతనలేబర్సెల్సభ్యులమర్యాదపూర్వకంగా కలిశారు..అనంతరం నూతనంగా నియమితులైన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ ఉపాధ్యక్షులు సంపత్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కర్మాల ఉపేందర్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లేబర్ సెల్ అధ్యక్షులు కావలి గోపాల్ ముదిరాజ్, మేడ్చల్ నియోజకవర్గం లేబర్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సైపేట మల్లేష్ గార్లకు శుభాకాంక్షలు తెలిపారు...ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సామాన్య కార్యకర్తలను గుర్తించి.గుండెలో పెట్టుకుంటుంది అన్నారు. మన పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు,నాయకునికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందన్నారు.. నూతనంగా ఎన్నికైన లేబర్ సెల్ సభ్యులు పార్టీ కోసం,ప్రజల కోసం పనిచేయాలన్నారు..ఈ కార్యక్రమంలో టిపిసిసి లేబర్ సెల్ జిల్లా ప్రెసిడెంట్ కందాడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్,ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి,జయబేరి గోపాల్ రెడ్డి,అశోక్ రెడ్డి, కావలి నవీన్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## దుండిగల్‌లో అక్రమ నిర్మాణాలు. కూల్చి వేతలు









**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 20:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మండలం పరిధిలో సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమి లో బిజెపి కుత్బుల్లాపూర్ మున్సిపల్ కన్వీనర్ శేఖర్ యాదవ్ ప్రభుత్వ భూమి లో పేస్ట్ హజ్ పేరుతో కబ్జా చేశారు. కలేక్టర్ కు ఫిర్యాదు రావడం తో జిల్లా అధికారులు అదేశాలు మెరకు నిర్మాణాలను దుండిగల్ మండలం రెవెన్యూ అధికారులు ఆధ్యర్యంలో సిబ్బంది జేసిబితో అక్రమ నిర్మాణాలను కూల్చి వేశారు

## 72,045 ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, నవ భూమి ప్రతినిధి–** రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిచే గ్రామము: అప్పకపల్లె, నారాయణపేట మండలము, నారాయణపేట జిల్లా మొదటి విడుతలో మంజూరు చేసిన 72,045 ఇండిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి21 న శ్రీకారం ఇల్లు లేని కుటుంబాలందరికీ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వ సంకల్పం లబ్దిదారులు స్వంతంగా ఇల్లు కట్టుకునే అవకాశం.ఇంటికి రు.5.00 లక్షల పూర్తి సుబ్సిడితో ఆర్థిక సహాయం. బేస్మెంట్ కట్టగానే రు :1,00,000 లబ్దిదారుని ఖాతాకి నేరుగా విడుదల